Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

గురువారం, 6 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నేడు క్యాబినెట్ భేటీ

**బీసీ రిజ్వరేషన్, ఎస్సీ వర్గీకరణకు ప్రధాన ఎజెండా.. బడ్జెట్ సమావేశాలపై స్పష్టత**



హైదరాబాద్, మార్చి 5: రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో క్యాబినెట్ సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు మంత్రివర్గం భేటీ అవుతుంది. ఈ సం దర్భంగా కీలక అంశాలపై క్యాబినెట్ చర్చించనుంది. ప్రధానంగా రెండోదశ కులగణన కు క్యాబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అలాగే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన రెండు బిల్లులపై చర్చించను న్నారు. బీసీలకు ఉద్యోగ, విద్యలో రిజర్వేష న్‌కు సంబంధించి ఒకటి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌కు సంబంధించి మరొకటి, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అంశాలపై ప్రధానంగా మంత్రివర్గం చర్చించనుంది.



## విజేత అంజిరెడ్డి

**వీడిన ఉత్కంఠ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి మరో విజయం**

**కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలుచుకున్న కమలం పార్టీ**

**కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై 5106 ఓట్ల మెజార్టీ**

**రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**ఎమ్మెల్సీ 'చాంపియన్ ట్రోఫీ' బీజేపీదే: కేంద్రమంత్రి బండి సంజయ్**

**కరీంనగర్, మార్చి 5:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటికే ఒక ఉపా ధ్యాయ స్థానాన్ని దక్కించుకున్న బీజేపీకి మరో విజయం. కరీంనగర్ మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించింది. ఆ పార్టీ అభ్యర్థి చెన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు. సోమవారం ప్రారంభమైన ఓట్ల లెక్కింపు బుధ వారం రాత్రి వరకు ఉత్కంఠభరితంగా కొనసాగింది. రెండవ ప్రాధాన్యత ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారు. నిర్ధారిత కోటా ఓట్లు 1,16,672 కాగా రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికి కూడా నిర్ధారిత కోటా ఎవరికి రాలేదు. దీంతో మెజార్టీ ఓట్లు సాధించిన అంజిరెడ్డి విజయం సాధించినట్లు ప్రకటించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు బుధవారం ఉదయం 9:30 గంటల వరకు కొనసాగింది. మొత్తం 11 రౌండ్లలో ఈ లెక్కింపు సాగింది. మొత్తం బ్యాలెట్ పేపర్లు 2,52,029 కాగా ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు. మొత్తం 2,23,340 ఓట్లను లెక్కించారు. మొదటి ప్రాధాన్యతలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 75,675, కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డికి 70,565, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 60,149 ఓట్లు లభించాయి. నిర్ధారిత కోటా ఓట్లు ఎవరికి రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియను ప్రారంభించి రెండవ ప్రాధా న్యత ఓట్ల లెక్కింపును జరిపారు. 52వ అభ్యర్థి ఎలిమినేషన్ తర్వాత బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి 77,851, కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డికి 72,038, బీఎస్పీ అభ్యర్థి – మిగతా 2వ పేజీలో

**ఎమ్మెల్సీ ఛాంపియన్ ట్రోఫీ విజేత బీజేపీ**

- కాంగ్రెస్‌పై యుద్ధభేరి మోగిస్తున్నాం
- ఇకపై ఏ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదే
- కేంద్రమంత్రి బండి సంజయ్
- అభ్యర్థి గెలుపుతో అంబరాన్నంటిన సంబరాలు

**రాష్ట్రంలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే. నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలైంది. ఈ నెల 10వ తేదీకి నామినేషన్ల గడువు ముగుస్తుంది. ఖాళీ అయిన స్థానాల్లో అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యను బట్టి కాంగ్రెస్ పార్టీకి నాలుగు సీట్లు, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు ఎమ్మె ల్సీ దక్కనుంది.**



## కాంగ్రెస్‌లో పోటాపోటీ

**ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు కసరత్తు.. రేపోమాపో అభ్యర్థులను ప్రకటించే అవకాశం**


**సామాజిక అంశాలు పరిగణలోకి..**

**ఓసీ నుంచి వేం నరేందర్‌రెడ్డి, జెట్టి కుసుమకుమార్ పేర్లు పరిశీలన**

**ఎస్సీ నుంచి సంపత్ లేదా అద్దంకి దయాకర్**

**బీసీ నుంచి పోటీపడుతున్న కొనగాల మహేశ్**

**హైదరాబాద్, మార్చి 5:** ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై అధికార కాంగ్రెస్ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది. రెండు, మూడురోజుల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రంలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే. నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలైంది. ఈ నెల 10వ తేదీకి నామినేషన్ల గడువు ముగుస్తుంది. ఖాళీ అయిన స్థానాల్లో అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యను బట్టి కాంగ్రెస్ పార్టీకి నాలుగు సీట్లు, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మె ల్సీ దక్కనుంది. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తమకు ఒక సీటు కేటాయించాలని కాంగ్రెస్‌ను మిత్రపక్షమైన సీపీఐ కోరుతున్నది. మరొక సీటు తమకు కావాలని ఎంఐఎం కూడా అడుగుతోంది. ఎమ్మెల్సీ ఎంపికలో సామాజిక న్యాయం పాటించాలనే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఓసీ నుంచి ముఖ్యమంత్రి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి, పీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్, సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వేం నరేందర్‌రెడ్డి మొదటి నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో ఉంటున్నారు. ఇక జెట్టి కుసుమ్‌కుమార్ కూడా రేవంత్‌రెడ్డితో కలిసి చదువుకున్నారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అద్దంకి దయాకర్‌కు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదు. సంపత్‌కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ టికెట్ అడిగినప్పటికీ.. మల్లు రవికి టికెట్ ఇచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణలో 32 లక్షల పైగా జనాభా కలిగిన మాదిగలకు అవకాశం ఇవ్వాలని ఆ వర్గం నుంచి పెద్దఎత్తున డిమాండ్ వినిపిస్తోంది. గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎంఐఎంకు ఒక సీటు కేటాయిస్తే పార్టీ నుంచి మైనార్టీలకు చాన్స్ ఉండదని చెబుతున్నారు. గిరిజన సామాజిక వర్గం నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన విజయ్‌పేరు వినిపిస్తోంది. ఆదివాసీలు మాత్రం మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్యకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.




### బీసీల నుంచి ఒత్తిడి

జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలనే ఒత్తిడి పెరుగుతోంది. ఎమ్మె ల్సీ టికెట్ కోసం మున్నూరుకాపు సామాజికవర్గం నుంచి పీసీసీ అధికార ప్రతినిధి కొనగాల మహేశ్, యాదవ సామాజిక వర్గం నుంచి చరణ్‌కౌశిక్ యా దవ్, పద్మశాలీ సామాజికవర్గం నుంచి సంగిశెట్టి జగదీశ్ తదితరులు ఎమ్మెల్సీ టికెట్‌ను ఆశిస్తున్నారు. అయితే యాదవ సామాజిక వర్గానికి రాజ్యసభ ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌కు అవకాశం ఇచ్చిన విషయాన్ని పార్టీనేతలు గుర్తుచేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ టికెట్‌ను ఆశించిన యువ నాయకుడు కొనగాల మహేశ్ గట్టిగా ప్రయత్నం చేసుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ము న్నూరుకాపు సామాజిక వర్గానికి అవకాశం రాలేదని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అకామిడేట్ చేయాలని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లుతున్నారు.

## కేంద్రంతో కలిసి బాబు కుట్రలు

**రెండు కళ్ల సిద్ధాంతం వట్టి మాటలే..**

**తెలంగాణకు అన్యాయం చేయడంలో చంద్రబాబైనా, జగన్ అయినా ఒకే బాట: మాజీమంత్రి హరీశ్ రావు**



**సిద్దిపేట, మార్చి 5:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు.. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకించలేదని, సముద్రంలో కలిసే నీటిని తీసుకువెళ్తున్నాని, తెలంగాణ, ఏపీ రెండు కళ్ల లాంటివని, రెండు రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని కోరు కుంటున్నానని చెప్పడం సత్యదూరమని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బుధవారం సిద్దిపేట నియోజకవర్గంలో పర్యటించిన హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం, కేంద్రంలోని బిజేపీ పక్షపాత ధోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం – మిగతా 2వ పేజీలో



## యాక్టింగ్ వద్దు

- ఎవరు పనిచేస్తున్నారో..
- ఎవరు నటిస్తున్నారో నాకు తెలుసు..
- నా పనితీరు నచ్చకపోతే హైకమాండ్‌కు ఫిర్యాదు చేయవచ్చు
- కాంగ్రెస్ పార్టీ జిల్లాల సమీక్షలో పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్
- 3 గ్రూపులుగా పార్టీ నేతల విభజన..
- పార్టీ ప్రక్షాళనకు అడుగులు

**హైదరాబాద్, మార్చి 5:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నది ఎవరో, పార్టీకి నష్టం చేస్తున్నదెవరో గుర్తించే పనిని కొత్తగా రాష్ట్రానికి ఇన్ చార్జిగా వచ్చిన మీనాక్షి నటరాజన్ విజయవంతంగా చేపట్టారు. కాంగ్రెస్ మరింత బలపడేలా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తనదైన శైలిలో ఆమె పనితీరు సాగుతోంది. ఇప్పటికే వరుసగా నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్న మీనాక్షి.. ప్రభుత్వం, పార్టీ మధ్య ఉన్న అంతరాలను తొలగించి క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. పార్టీలో ఎవరు బాగా పనిచేస్తున్నారో, ఎవరు పనిచేస్తున్నట్లుగా నటిస్తున్నారో తనకు బాగా తెలుసని మీనాక్షి నటరాజన్ బుధవారం ఘాటుగా వ్యాఖ్యానించారు. కొంతకాలంగా హస్తం పార్టీకి తలనొప్పిగా మారిన కొత్త, పాత నేతల మధ్య సమన్వయ లోపాన్ని సరిచేసేందుకు ఆమె కొత్త ప్రణాళికను సిద్ధం చేసినట్లు – మిగతా 2వ పేజీలో

## ఏప్రిల్ 2 నుంచి సుంకాల మోత

**భారత్, చైనాపై ప్రతీకార సుంకాల విధింపు**

**అమెరికా కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

**అగ్రరాజ్యంపై డబ్ల్యూటీవోలో కెనడా ఫిర్యాదు**




**వాషింగ్టన్, మార్చి 5:** భారత్, చైనాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు విధించనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిజ్ఞ చేశారు. ఈ క్రమంలోనే సుంకాల విషయంలో చైనా ఘాటుగా స్పందించింది. అగ్రరాజ్యం తమతో యుద్ధం చేయాలని నిశ్చయించుకుంటే.. అది సుంకాల యుద్ధమైనా, వాణిజ్య యుద్ధమైనా లేక మరోరకమైన యుద్ధమైనా చివరి వరకూ పోరాడేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు చైనా ప్రకటించింది. రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ట్రంప్ తొలిసారిగా అమెరికా కాంగ్రెస్ సంయుక్త సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ట్రంప్ కొన్ని దేశాలు దశాబ్దాలుగా అమెరికాపై టారిఫ్‌లు విధిస్తున్నట్టు – మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 6 మార్చి, 2025

# కేంద్రంతో కలిసి బాబు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)



జరుగుతున్నదన్నారు. కేసీఆర్ శక్తియుక్తులతో కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు సాధించారని, ఇప్పుడు చంద్రబాబు అక్కసుతో ఆ అనుమతులను రద్దు చేయాలని కేంద్రానికి లేఖలు రాశారని హరీశ్‌రావు వాటిని చూపించారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబు కేంద్రంతో కలిసి కుట్రలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే ధైర్యం లేదని విమర్శించారు. రెండు రాష్ట్రాలు చంద్రబాబు కు రెండు కళ్లు అయితే, నాగార్జునసాగర్ ఎడమ కాల్వను ఎండబెట్టి, సాగర్ కుడి కాల్వ నుంచి నిండుగా నీళ్లు ఎలా తీసుకుపోతున్నారని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో ఏపీకి తాత్కాలికంగా కేటాయించిన వాటా ప్రకారం 512 టీఎంసీలు రావాల్సి ఉండగా, 655 టీఎంసీల నీరు వాడారని, తె లంగాణకు 343 టీఎంసీ రా వాలి కాని, వచ్చింది 220 టీ ఎంసీలేనని చెప్పారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి రోజుకు రెండు టీఎంసీలు తీసు కుపోతున్నారని.. తెలంగాణకు నీరు లేకుండా చేస్తు న్నారన్నారు. సీఎం దత్తత తీసుకున్న మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కల్వకుర్తి, నెట్టంపాడు, కోయల్‌సాగర్, బీమా కింద కూడా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని వాపోయారు.

## కేసీఆర్ కృషి ఫలితమే 'సీతారామ'

**హైదరాబాద్, మార్చి 5:** కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చిందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రోజుకు పదివేల క్యూసెక్కుల కృష్ణా జలాలను ఆంధ్రా తరలించుకుపోతున్న పరిస్థితి తలెత్తిందన్నారు. ఈ సమయంలో రైతులను ఆదుకునేందుకు ఏకైక మార్గం గోదావరి జలాలను ఒడిసి పట్టి, ఎత్తిపోయడమేనని స్పష్టం చేశారు. దీన్ని ముందే అంచనా వేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. కేంద్రం కొర్రీలను, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి వడివడిగా (90%)శాతం పనులు పూర్తి చేశారని, ఇదే కాంగ్రెస్ నేతలు నాడు సీతారామ ప్రాజెక్టే వృథా అన్నారని, అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేయించారని ఆరోపించారు. కానీ కేసీఆర్ పట్టుబట్టి న్యాయపరమైన చిక్కులు తొలగించి, అత్యంత క్లిష్టమైన అటవీపర్యావరణ అనుమతులు సాధించి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి సిద్ధంగా ఉంచిన సీతారామ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోస్తూ అక్కడ ఫొటోలకు మంత్రులు, నాయకులు ఫోజులు ఇస్తున్నారంటే అందుకు కేసీఆరే కారణమన్నారు.

# అమ్మది ఆత్మహత్యాయత్నం కాదు

### నిద్రలేమితోనే మాత్రలు తీసుకున్నారు.. గాయని కల్పన కూతురు దయ వెల్లడి




**మియాపూర్, మార్చి 5:** అపస్మారకస్థితిలో దవాఖానలో చికిత్స పొందుతున్న సినీగాయని కల్పన కూతురు దయ స్పందించారు. తన తల్లిది ఆత్మహత్యాయత్నం కాదని చెప్పారు. కేవలం నిద్రమాత్రలు మోతాదుకు మించి వే సుకోవడం వల్లే అపస్మారక స్థితిలోకి చేరుకుందని చెప్పారు. బుధవారం హైదర్‌నగర్ హోలిస్టిక్ హాస్పిటల్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ తన తల్లికి నిద్రలేమి సమస్య ఉన్నదని తెలిపారు. ఇందుకోసం మాత్రలు వాడుతున్నట్టు వెల్లడించారు. ఓవర్‌డోస్ తీసుకోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లిందని వివరించారు. ప్రస్తుతం తన తల్లి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నదని తెలిపారు. తమ కుటుంబంలో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టంచేశారు.

# బీజేపీలోకి వస్తే రేవంత్‌ని ఆహ్వానిస్తాం

### ఫ్యూచర్‌సిటీకి లోటస్ పేరు పెడితే కేంద్రం నుంచి అనుమతులు ఇస్తాం

### విలేకరుల సమావేశంలో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్



**హైదరాబాద్, మార్చి 5:** సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీలో చేరుతానంటే వ్యక్తిగతంగా తాను ఆహ్వానిస్తానని ఆ పార్టీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం పదవి నుంచి తొలగిస్తే రేవంత్‌రెడ్డి చూస్తూ ఊరుకుంటాడా అని ప్రశ్నించారు. అదే జరిగితే తాను స్వయంగా బీజేపీలోకి ఆహ్వానిస్తానని తెలిపారు. కాంగ్రెస్ నేతలు, రేవంత్‌రెడ్డి తనకు మిత్రులేనని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కోసమే రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీని మంచోడని పొగుడుతున్నారని వివరించారు. ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడితే.. కేంద్రం నుంచి అన్ని అనుమతులు ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలనాపరమైన శూన్యత కనిపిస్తున్నదని.. దీనికి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా.. కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని రేవంత్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తెలంగాణకు ప్రధాని మోదీ ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# తుక్కుగూడలో 'లెన్స్‌కార్ట్' సెంటర్

### నేడు శంకుస్థాపన చేయనున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మార్చి 5:** ప్రముఖ కళ్లజోళ్ల తయారీ సంస్థ 'లెన్స్‌కార్ట్'.. ప్రపంచంలోనే అతిపెద్ద అధునాతన మ్యానుఫాక్చరింగ్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతోంది. తుక్కుగూడలోని నాన్‌సెజ్ జనరల్ పార్కులో సంస్థ తయారీ యూనిట్‌కు గురువారం ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేయనున్నారు. కంపెనీ హెడ్డాఫీస్ గురుగ్రామ్‌లో ఉంది. దీని తయారీ సంస్థ ప్రస్తుతం రాజస్థాన్‌లో ఉంది. అక్కడ తయారైన ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయి.


# కాంగ్రెస్ ఎమ్మెల్యేకు నగ్నంగా వీడియో కాల్

**నల్లగొండ:** తెలంగాణలో మరోసారి సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయారు. ఏకంగా ఎమ్మెల్యేను టార్గెట్ చేసి నగ్నంగా వీడియో కాల్ చేసి బెదిరింపులకు దిగారు. వీడియో కాల్ సందర్భంగా కొన్ని సెకన్ల పాటు స్క్రీన్ రికార్డు చేసి ఆయనకే వీడియో పంపించారు. అనంతరం, డబ్బులు కావాలని డిమాండ్ చేశారు. వివరాల ప్రకారం.. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. దీంతో, ఆయన కాల్ లిఫ్ట్ చేయడంతో అవతలి వ్యక్తి నగ్నంగా కనిపిస్తూ కాల్ మాట్లాడారు. ఈ క్రమంలో కేటుగాళ్లు ఫోన్ స్క్రీన్ రికార్డు చేశారు. అనంతరం, ఆ వీడియోను ఆయనకే పంపించారు. వీడియో విషయమై బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేశారు. కానీ, ఆయన స్పందించకపోవడంతో ఆ వీడియోను కొందరు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు పంపారు.

# ఎమ్మెల్సీ ఫలితాలు ఆధిక్యంలో అంజిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రసన్న హరికృష్ణకు 63,679 ఓట్లు లభించాయి. 53, 54లో యాదగిరి శేఖర్రావు, ప్రసన్న హరికృష్ణలు ఎలిమినేట్ కాగా వీరి రెండవ ప్రాధా న్యత ఓట్ల లెక్కింపు అనంతరం బీజేపీ అభ్యర్థికి అంజిరెడ్డికి 98,637, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి 93,531ఓట్లు లభించాయి. రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అనంతరం 5106 ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై విజయం సాధించారు.



### మా బాధ్యతను మరింత పెంచింది: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణలో మూడు ఎమ్మె ల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ రెండింటిని కైవసం చేసుకోవ డం పార్టీ బలాన్ని, ప్రజా దరణను మరోసారి స్పష్టంగా చాటిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా.. మేధావులు మొదలుకుని అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారని అన్నారు. తెలంగాణలో బీజేపీ ఓ ప్రత్యా మ్నాయ శక్తిగా ఎదిగిందనడానికి ఈ విజయం ఒక నిదర్శనంగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనేక కుట్రలు, అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారని తెలిపారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు చోట్ల బీజేపీ గెలవడం, మరోచోట ఉపాధ్యాయ సంఘం విజయం సాధించడం.. ప్రభుత్వం పట్ల పెరుగుతున్న అసహనానికి, బీజేపీ పట్ల పెరుగుతున్న ఆదరణకు ఓ ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ విజయాన్ని అం దించిన తెలంగాణ మేధావులు, ఉపాధ్యాయులు, పట్టభ ద్రులందరికీ, ఈ విజయం కోసం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలుపు తమ పార్టీకి గర్వకారణంగా ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మల్క కొమురయ్యను గెలిపిస్తే, పట్టభద్రులు చిన్నమైల్ అంజిరెడ్డిని విజయతీరాలకు చేర్చారని.. కాంగ్రెస్ సిట్టింగ్ సీటులో విజయం సాధించడం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ బాధ్యతను నెరవేర్చేందుకు పోరాటం చేస్తామని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఛాంపియన్ ట్రోఫీ విజేత బీజేపీ

**కరీంనగర్:** తెలంగాణలో జరిగిన ఎమ్మె ల్సీ ఎన్నికల 'ఛాంపియన్ ట్రోఫీ'లో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానిం చారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాం గ్రెస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమ న్నారు. ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే హిం దూ సమాజమంతా కాంగ్రెస్‌ను ఓడించి ఆ పార్టీకి 'రంజాన్' గిఫ్ట్ ఇచ్చారని పేర్కొన్నా రు. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్ చెప్పిన బండి సంజయ్ బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయు లకు శిరస్సు వంచి వందనాలు తెలిపారు. డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగు ల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామని తెలిపారు. కరీం నగర్– ఆదిలాబాద్– గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మె ల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ 'విక్టరీ' గుర్తును చూపిస్తూ సంబురాలు జరుపుకున్నారు.

# యాక్టింగ్ వద్దు

(మొదటి పేజీ తరువాయి)



సమాచారం. పార్టీలో అప్పటికే ఉన్న నేతలు, గత అసెంబ్లీ ఎన్నికల ముందు చేరిన నేతలు, అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరిన నేతలు అని మూడు గ్రూపులుగా విభజించుకుని పార్టీ పదవులను అప్పగించాలని ఆమె ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం పలు నియోజకవర్గాల్లో కొత్త, పాత నాయకులతో నిండిపోయింది. నేతల సంఖ్య పెరిగిపోయి సొంత నేతలే ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ వ్యవహారం ప్రత్యర్థులకు ఆయుధాలుగా మారుతున్నాయి. ఇక ఈ పరిస్థితికి చెక్ పెట్టకుంటే పార్టీకి నష్టం తప్పదని గ్రహించిన నేపథ్యంలో పార్టీ నేతలను మూడు గ్రూపులుగా విభజించి ఆ మేరకు పదవులు కట్టబెట్టాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. డీసీసీ పదవుల ఎంపికలోనూ ఇదే పద్ధతి పాటిస్తారని తెలుస్తోంది. డీసీసీ అధ్యక్షులుగా నియమించే వాళ్ళ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుందని.. మొదట డీసీసీ అధ్యక్షుల ఆశావహుల నుంచి దరఖాస్తులను తీసుకుని వాటిని పరిశీలించి ఏఐసీసీ నుంచి పరిశీలకులు పంపి సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో నియమించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏఐసీసీ పరిశీలకులు ఇచ్చిన నివేదిక ఆధారంగా నియామకాలు జరపాలని నిర్ణయించారని సమాచారం. ఇలా ఉండగా, తన పనితీరు నచ్చకపోయినట్లయితే తనపైనా అధిష్ఠానానికి ఫిర్యాదు చేయవచ్చని మీనాక్షి స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అనుబంధ సంఘాల సమావేశం, ఆదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్ష సమావేశాలు జరిగాయి. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశాలలో మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథన్, మంత్రులు సీతక్క, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, అనుబంధ సంఘాలకు ఆమె దిశానిర్దేశం చేశారు. ఏం మాట్లాడినా పార్టీలో అంతర్గతంగా మాట్లాడాలని బహిరంగంగా పార్టీకి నష్టం చేకూర్చేలా ఎవరు ప్రవర్తించినా క్షమించబోమన్నారు. అనుబంధ సంఘాల పాత్ర పార్టీలో చాలా కీలకమైనదని అన్నారు. అనుబంధ సంఘాల ఛైర్మన్‌లను ఆయా కార్పొరేషన్‌లకు ఛైర్మన్‌లుగా నియమించామని చాలా మంది నాయకులకు పార్టీలో పదవులు ఇచ్చామని, ఏడాది అవుతున్నా పదవులు తీసుకున్న వారు అంత బాధ్యతగా పనిచేయడం లేదని అనిపిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పదవులు తీసుకున్న వారు ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేస్తుంటే ఎందుకు వెంటనే స్పందించడం లేదని అన్నారు. పార్టీ పదవులు, ప్రభుత్వ పదవులు అలంకార ప్రాయం కావొద్దని చెప్పారు. ఆదిలాబాద్, పెద్దపల్లిలో పార్టీకి మంచి బలం ఉందని, పెద్దపల్లి ఎంపీ స్థానంలో అన్ని స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుందన్నారు. ఆదిలాబాద్‌లో అందరం కలిసికట్టుగా పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు సాధిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసినా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడి పోతున్నామని, పెద్ద ఎత్తున గ్రామాలలో ప్రభుత్వ, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తాను.. మీనాక్షి అనుబంధ సంఘాలలో పనిచేసి ఈ స్థాయికి వచ్చామని అనుబంధ సంఘాలలో పనిచేయడం రాజకీయంగా ఎంతో తృప్తిని ఇస్తుందని అన్నారు. పార్టీలో క్రమశిక్షణ చాలా ముఖ్యమైన అంశమని, పార్టీలో చిత్తశుద్ధితో క్రమశిక్షణగా పనిచేస్తే తప్పకుండా మంచి ఉన్నత పదవులు వస్తాయని అన్నారు.

# భూములు అమ్మితే కానీ సర్కారు నడవని పరిస్థితి

### రూ.30 వేల కోట్ల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు పన్నాగం

### నిధుల సమీకరణ పేరుతో చవకగా భూముల అమ్మకం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్:** భూములు అమ్మితే కాని ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణ వచ్చిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హైడ్రా, మూసీ వెంట ఇళ్ల కూల్చివేతలు.. వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందని బుధవారం ఆయన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. రూ.30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను చవకగా అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు మాట మార్చారన్నారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్, ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పులు చేసినప్పటికీ, ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి, సీతారామసాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మి పథకాల అమలు, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేవలం 15 నెలల పాలనలోనే రూ. 1.65 లక్షల కోట్ల పైచిలుకు అప్పు చేశారని ఆరోపించారు. అవగాహన రాహిత్యంతో శ్రీశైలం సొరంగాన్ని కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం రేవంత్‌ది అన్నారు.

# ఏప్రిల్ 2 నుంచి సుంకాల మోత

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఇప్పుడు ఆయా దేశాలపై టారిఫ్ లు విధించే అవకాశం అమెరికాకు వచ్చిందన్నారు. యూరోపియన్ యూనియన్, బ్రెజిల్, భారత్ వంటి దేశాల ఉత్పత్తులపై అమెరికా తక్కువ సుంకాలు విధిస్తుంటే ఆయా దేశాలు మాత్రం అమెరికా ఉత్పత్తులపై అన్యాయంగా అత్యధికం గా టారిఫ్‌లు విధిస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి భారత్ 100 శాతం కంటే ఎక్కువ సుంకాలను వసూ లు చేస్తున్నట్టు ట్రంప్ పేర్కొన్నారు. 'ఇండియా మన నుంచి 100శాతం కంటే ఎక్కువ టారిఫ్‌లు వసూలుచేస్తోంది. మన ఉత్పత్తులపై చైనా సగటు సుంకం మనం వసూలు చేసే దానికంటే రెండింతలు ఎక్కువ. దక్షిణ కొరియా సగటు సుంకం నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఈ వ్యవస్థ వల్ల అమెరికాకు అన్యాయం జరుగుతోంది. ఏప్రిల్ 2 నుంచి ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు ఉంటాయి. వాళ్లు మనపై ఎంత ట్యాక్స్ విధిస్తారో, మనం కూడా వాళ్లపై అంతే ట్యాక్స్ విధిస్తాం' అని పేర్కొన్నారు.

### దేనికైనా సిద్ధం: చైనా

కెనడా, మెక్సికోలపై అమెరికా విధించిన 25 శాతం టారిఫ్‌లు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చాయి. అలాగే చైనా ఉత్పత్తులపై విధి స్తున్న 10శాతం సుంకాలను 20 శాతానికి పెంచుతూ ఇచ్చిన ఆదేశాలు కూడా మంగళవా రం నుంచే అమలులోకి వచ్చాయి. ఈ క్రమం లో అమెరి కాలోని చైనా రాయబార కార్యాల యం ఘాటుగా స్పందిం చింది. 'అమెరికా యుద్ధాన్ని కోరుకుంటే, అది సుంకాల యుద్ధమైనా, వాణిజ్య యుద్ధమైనా, లేక మరేరకమైన యుద్ధమైనా చివరి వరకూ పోరాడటానికి మే ము సిద్ధంగా ఉన్నాం' అంటూ ఎక్స్ ఖాతాలో పేర్కొంది. చైనా దిగుమతులపై సుంకాలను పెంచడానికి ఫెంటానిల్‌ను అమెరికా సాకుగా చూపిస్తుందని దుయ్యబట్టింది. తమ సాయాన్ని గుర్తించడానికి బదులుగా అమెరికా నిందలు వేస్తుందని అసహనం వ్యక్తం చేసింది. సుంకాల పెంపు ద్వారా ఒత్తిడి తెచ్చి తమను బ్లాక్ మెయిల్ చేయడానికి అమెరికా ప్రయత్నిస్తోందని ఆరోపించింది. అయితే బెదిరింపులకు భయపడేది లేదని చైనా స్పష్టం చేసింది. తమ పై విధించిన సుంకాలకు ప్రతీకారంగా అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తువులపై 10 శాతం సుంకాలను చైనా విధించింది. మొన్నజొన్న, పత్తి, గోధుమ వంటి అమెరికా వ్యవసా య, ఆహార ఉత్పత్తులపై విధించిన ఈ టారిఫ్ లు మార్చి 10 నుంచి అమలులోకి వస్తాయని చైనా ఆర్థిక మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. దీంతోపాటు ప్రపంచ వాణిజ్య సంస్థలో అమెరికాపై ఫిర్యాదు చేసింది.

### యుద్ధానికి సిద్ధం: చైనా

అమెరికా యుద్ధాన్ని కోరుకుంటే, అది సుంకాల యుద్ధమైనా, వాణిజ్య యుద్ధమైనా, లేక మరేరకమైన యుద్ధమైనా చివరివరకూ పోరుకు మేము సిద్ధంగా ఉన్నాం.

### డబ్ల్యూటీవోలో కెనడా ఫిర్యాదు

కెనడా నుంచి అమెరికాలోకి సరఫరా అవుతున్న ఫెంటానిల్‌కు అడ్డుకట్ట వేయడంతో అక్కడి ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ కెనడా ఉత్పత్తులపై అమెరికా 25 శాతం టారిఫ్‌లు విధించింది. దీంతో కెనడా ప్రభుత్వం ధీటుగా స్పందించింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఆల్కహాల్, పండ్లు సహా 107 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధిస్తున్నట్టు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటించారు. అంతేకాకుండా అన్యాయమైన సుం కాలపై వాషింగ్టన్‌తో చర్చించేందుకు కెనడా ప్రభుత్వం ప్రపంప వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో ఫిర్యాదు చేసింది. కాగా అమెరికా విధించిన దిగుమతి సుంకాలపై త్వరలోనే స్పందించనున్నట్టు మెక్సికో అధ్యక్షురాలు క్లుడియా షీన్‌బామ్ తెలిపారు.






# బీసీ కులగణనతో సామాజిక న్యాయం

**ముదిరాజ్ లకు పెరగనున్న రాజకీయ అవకాశాలు..**

**ఈ అవకాశాన్ని ముదిరాజ్ బిడ్డలు అందిపుచ్చుకోవాలి..**

**కాంగ్రెస్ ప్రభుత్వం వలనే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు..**

**రాహుల్ గాంధీ ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సాధ్యమైంది...**

**ముదిరాజులమంతా కాంగ్రెస్ కు రుణపడి ఉంటాం..**

**త్వరలో లక్షలాది మంది బీసీలతో భారీ కృతజ్ఞత సభ...**

**నీలం మధు ముదిరాజ్..**

**శంషాబాద్ లో ముదిరాజ్ కృతజ్ఞత సభ..**

**ప్రజాప్రభుత్వానికి కృతజ్ఞతలు..**

**సీఎం మరియు కాంగ్రెస్ అగ్రనాయకుల**

**చిత్రపటానికి పాలాభిషేకం..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ బీసీ కులగణనతో ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం తొండుపల్లి – శంషాబాద్ పరిధిలోని ఎంఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ కృతజ్ఞత సభలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ జనాభా ప్రాతిపాదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలను కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కొనియాడారు. బీసీ కులగణన తో బీసీలలో ముదిరాజ్ లు అగ్రభాగంలో ఉన్నారని తెలిపారు. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజుల ప్రాతినిధ్యం పెరగనుందన్నారు. దీంతో మన జాతి బిడ్డలకు రాజకీయంగా మంచి రోజులు రానున్నాయని సరికొత్త నాయకులు పుట్టుక రావడానికి ఇది సదవకాశమని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఈ మహత్తర నిర్ణయం సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ సహాయం తో ఇప్పటికే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా అడుగులు వేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీసీ కులగణనతో మన జాతికి లభించే ప్రాధాన్యాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మనకి సదవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ముదిరాజ్ బిడ్డలంతా కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముదిరాజుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని మాకు రాజకీయ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు.

బీసీ కులగలను చేపట్టి బీసీలకు సామాజిక న్యాయాన్ని అందిస్తున్న కాంగ్రెస్ అధిష్టానానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు త్వరలో లక్షలాదిమంది బీసీలతో కలిసి కృతజ్ఞత సభ ఏర్పాటు చేస్తామని ఆయన వేదిక మీదుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్, అందే బాబన్న, గుండ్లపల్లి శ్రీనివాస్, మిద్దెల సంతోష్, జగన్మోహన్,వెంకటేశ్, డీఎల్ పాండు, లాలాపేట లల్లు,నీలకంఠ, వెంకటేశ్, తలారి మల్లేష్, మర్రి ప్రభాకర్, ముల కనకయ్య,బలుగారి నర్సింలు,నారాబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్,ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## అమీన్‌పూర్ మున్సిపాలిటీ బ్యాంక్ కాలనీలో స్థానిక సమస్యల పరిశీలన

### డ్రైనేజ్ & రోడ్డు సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బ్యాంక్ కాలనీలో సందర్శించిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ మరియు రోడ్డు సమస్యలపై అక్కడి ప్రజలు తన దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నిత్యజీవితంలో ఇలాంటి సమస్యలు ఉండకూడదని, వీటిని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ పార్టీ విందులో పాల్గున్న కాంగ్రెస్ మహిళా లీడర్ హబీబ సుల్తానా

జూబ్లీహిల్స్ 5 మార్చ్ (వాయిస్ టుడే ): బోరబండ డివిజన్లోని వీకెర్ సెక్షన్ నివాసి షెక్ వలీ, కాంగ్రెస్ సినియర్ నాయకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ కార్యక్రమానికి హజరైన మహిళా కాంగ్రెస్ సీనియర్ లీడర్... బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దిన్ గారి సతిమని హబీబా సుల్తాన... ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు..




## నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు చర్యలు

### ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– వేసవిలోనూ నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ముందుస్తుగా కావాల్సిన ఏర్పాట్లను చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కాలనీలలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నట్టుగా చెప్పారు.బుధవారం ఉప్పల్ డివిజన్ లో 100కేవీ విద్యుత్ ట్రాన్సుఫార్మర్ ను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ ప్రారంభించారు. సరఫరాను ప్రారంభించి మాట్లాడారు.ఎన్నో ఏళ్లుగా సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరాతో తీవ్ర అసౌకర్యానికి గురైతున్న ఉప్పల్ హిల్స్ వాసులకు కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో 100 కేవి.విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయించారు.దీంతో కాలనీలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్ గోవింద్ కుమార్ స్వామి ,అబ్బయ్య ,తుమ్మల దేవి రెడ్డి,గురిగి సత్తయ్య తొంట శ్రీనివాస్ రెడ్డి .సుధాకర్ రెడ్డి టి విజయ్ సింగ్,ఎస్ రామస్వామి డి యాదగిరి,ఏం మురళి. టి మల్లేష్. కే మధు.రాము.కే బీరయ్య,ఏం రాములు,మహేష్, లావణ్య, సరిత, సుమ తదితరులు పాల్గొన్నారు.







## యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ మిరియాల లక్ష్మీ బృందం భజన మండలి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భజన చేసుకుంటూ స్వామివారి పాటలు అందరినీ అలరించి భక్తి పాటలు మిరియాల లక్ష్మీ బృందం పాల్గొన్నారు. మిర్యాల లక్ష్మి హేమలత %వీ%. సత్తమ్మ %దీ%. మహేశ్వ రి కిష్ట మ్మ ధనలక్ష్మి %వీ%. పల్లవి మాధవి వరలక్ష్మి %జూ%. లావణ్య లతా రెడ్డి లక్ష్మి. కమలమ్మ . నరసమ్మ అనురాధ శోభా రాణి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వర్షిక సాహిత్య సంగీత సభలు ప్రశంస పత్రం అందజేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కృపఅందరి మీద ఉండాలని కోరుకుంటూ. ప్రశంస పత్రం అందజేశారు.



## మహాదేవపురం కమలమ్మ నగర్‌లో సిసి రోడ్లు మంజూరైన కాలనిలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 5(వాయిస్ టుడే ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ మహాదేవపురం కమలమ్మ కాలనీ నివాసుల విన్నపం మేరకు 60 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా కాలనీలలో పర్యటించడం జరిగింది..అనంతరం కమలమ్మ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...మహాదేవపురం కమలమ్మ కాలనీవాసుల కల నెరవేరింది.అన్నారు..నియోజకవర్గం అన్ని డివిజన్ల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. కమలమ్మ కాలనీ వాసుల తరుపున ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రసాద్,వెంకట్ రెడ్డి, యాదవరావు,రమణారెడ్డి,శ్రీనివాసరావు, రామచంద్ర రెడ్డి, దిలీప్, ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నవీన్ రావ్, కోటేశ్వరరావు, భాస్కర్, కాంతారావు,నారాయణరెడ్డి,విజయ్,రాజిరెడ్డి,రామకృష్ణ,నాగరాజు, సింహాచలం, మల్లేష్, పార్థసారథి,కృష్ణ తో పాటు మహాదేవపురం మరియు కమలమ్మ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..



## "కైసర్ నగర్" లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మార్చ్ 5(వాయిస్ టుడే ): 125 – గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు 22 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గత 11 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయం నందు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గాజులరామారం పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా వారికి ఎమ్మెల్యే శాలువా కప్పి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, మసూద్, ఆతీఫ్, సాయిబాబా, అజయ్, నయీం, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, మహిళా నాయకురాలు మామి, కైసర్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బాపునగర్‌లో సీసీ రోడ్ల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపు నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 24,50,000 రూ మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య ,ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్ , మల్లికార్జున్ రావు, బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ . జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్ మహిళ నాయకురాలు ఏ –బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత మరియు జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం గడిపేలా కృషి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో మార్చి -05( వాయిస్ టుడే): జిల్లాలో దివ్యాంగులు గౌరవప్రదమైన జీవనం గడిపేలా కృషి చేస్తున్నామని, వారికి ప్రభుత్వం తరపు నుంచి పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు (UDID) పొందే విధానంపై దివ్యాంగులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దివ్యాంగులందరికి హక్కులు కల్పించే చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను పూర్తి స్థాయిలో తెలుసుకొని చర్చ పెట్టుకోవాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో దివ్యాంగులకు రిజర్వేషన్ లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉపాధి శాఖ సమన్వయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేక ఎంప్లాయి మెంట్ ఎక్స్ చెంజ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్చెంజ్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న వివిధ ఉపాధి అవకాశాలలో దివ్యాంగులకు అనువైన ఉపాధి లభించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన నూతనంగా నియమించబడే డేటాఎంట్రీ ఆపరేటర్ లలో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదమైన జీవనం గడిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దివ్యాంగులను ఎగతాళి చేసిన, చిన్న చూపు చూసిన, దాడులు చేసినా చట్ట ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని, వెంటనే సంబంధిత మండల తహసిల్దార్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

దివ్యాంగుల ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో దివ్యాంగుల సమన్వయ కమిటీని పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా దివ్యాంగులకు ఉన్న వాట్సాప్ గ్రూపు లలో ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ప్రతి నెలా దివ్యాంగులతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కార పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే స్త్రీ టీ షాపులలో దివ్యాంగ మహిళలకు 50 శాతం కేటాయించాలని నిర్ణయించామని అన్నారు. అక్టోబర్ 31, 2023 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపి యూ.డి.ఐ.డి కార్డులను సిద్ధం చేశామని, వీటిని త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు. 1 నవంబర్, 2023 నుంచి ఫిబ్రవరి 28, 2025 వరకు నూతనంగా జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను పంపి వారికి కూడా యూ.డి.ఐ.డీ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు.

నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఫోన్ నెంబర్, అడ్రస్ సరిగా నమోదు చేయాలని, యూ.డి.ఐ.డి. కార్డులు నేరుగా స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటికి చేరుతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరెట్ చేస్తామని అన్నారు. యూ.డి.ఐ.డి. పోర్టల్ లో కొత్త వ్యాధులను కూడా చేర్చడం జరిగిందని అన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత మన ఫోన్ కు మెడికల్ క్యాంపు సమాచారం మెసెజ్ ద్వారా అందుతుందని, ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులకు నేరుగా ఫోన్ చేసి ఏ ఏ పత్రాలు తీసుకొని రావాలోసమాచారం అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్నారు. మెడికల్ క్యాంపులో వైకల్యం నిర్ధారించిన తర్వాత సదరు వివరాలను వైద్యులచే ధృవీకరించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఖమ్మం జిల్లాలో జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లలో కొన్నింటిలో వైద్యుల సంతకాలు మిస్ కావడం వల్ల దివ్యాంగులు ఇబ్బందులు గురవుతున్నారని తెలుపగా, వాటికి కూడా యూ.డి.ఐ.డి. కార్డు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఖమ్మం జిల్లాలోని షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కోసం తప్పనిసరిగా ర్యాంప్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. సదరం సర్టిఫికెట్లలో ఉన్న తప్పుల సవరణకు అవకాశం మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వైకల్య నిర్ధారణ అంశంలో పరికరాలను ఉపయోగించి సరైన సర్టిఫికెట్లు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజెబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి. జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఇఓ సోమశేఖర శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ యువ పార్లమెంట్ పోటీలు

### జిల్లా నోడల్ సెంటర్ గా కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల

ఖమ్మం, మార్చి 5 ( వాయిస్ టుడే): ఖమ్మం జిల్లా నోడల్ సెంటర్ గా కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ఎంపిక చేయబడింది. జిల్లాలోని యువత యువత వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వికసిత్ భారత్ యువ పార్లమెంట్ 2025 నోడల్ సెంటర్ గా కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ఎంపికైనట్టు దీని పరిధిలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం మరియు మెహబూబాబాద్ జిల్లా లు వస్తాయని 18 నుండి 25 సంవత్సరాల లోపు యువతి యువకులు మై భారత్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణారావు తెలియజేశారు దేశంలో యువత ఆలోచన విధానాన్ని అభిప్రాయాలను పాలసీల విధానంలో రూపొందించుకొని ప్రపంచంలోనే భారత్ ను అత్యంత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దేందుకు భారత ప్రభుత్వ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వికసిద్భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని కార్యక్రమలనుకళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి రాష్ట్ర స్థాయికి రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారు జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు

యువ పార్లమెంట్ ఫెస్టివల్ లో పాల్గొనవలసిన వారు మయభారత్ పోర్టల్లో మెగా ఈవెంట్స్ ని క్లిక్ చేయడం ద్వారా నమోదు కావచ్చు అని తెలిపారు వికసిత్ భారత్ గురించి ఏమనుకుంటున్నారు అన్న అంశంపై ఒక నిమిషం వీడియో తీసి రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత అప్లోడ్ చేయాల్సి ఉంది రిజిస్ట్రేషన్ కార్యక్రమం తొమ్మిదో తారీఖు వరకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ప్రవీణ్, నోడల్ అధికారి భానుచందర్, డిస్టిక్ %చీూ% ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణరావు మరియు ఎన్ఎస్ఎస్పిఓ లు శ్రీమతి వంశీ ప్రియ శ్రీ లక్ష్మణరావు పాల్గొన్నారు మిగతా వివరాలకు సంప్రదించవలసిన టెలిఫోన్ నెంబర్స్ 8790601617, 9666409997, 9000423287



## మహిళా దినోత్సవ పోస్టులు ఆవిష్కరించిన కలెక్టర్ ఖాన్

ఖమ్మం , మార్చ్ 5 ( వాయిస్ టుడే ): మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు టిఎన్జీవోస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా విభాగాన్ని అభినందించారు.

ఏ ఏ క్రీడలు నిర్వహిస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా ఉద్యోగినిలకు ఏమన్న సమస్యలు ఉన్నాయా అని వివరాలు అడిగారు. ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ మహిళా విభాగం చైర్ పర్సన్ జి.మృదుల, కన్వీనర్ బి.వి. సుబ్బమ్మ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొనిదెన శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ శీలం రాధికా రెడ్డి కార్యవర్గ సభ్యురాలు నెల్లూరి విజయ, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు మహిళా విభాగం కార్యవర్గం వెంకటమ్మ, భావన వెన్నెల, కోమలి,శ్రావణి, హసీనా, వసంత, రమ్య, రాంబాయి, షేక్ జరీనా, లక్ష్మి,మాధురి, నాగలక్ష్మి, ఫాతిమా ఫార్వీన్ ,మాణిక్యం, రమాదేవి, పార్వతి, హిమబిందు మొదలగువారు పాల్గొన్నారు. తదుపరి మహిళా విభాగం కార్యవర్గం ఐ డి ఓ సి లోని అన్ని డిపార్ట్మెంట్లోని మహిళా ఉద్యోగులను కలిసి పోస్టర్, పాంప్లెట్లు అందజేసి మార్చి 8న ఉదయం నుండి టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు అందరూ హాజరు కావలసిందిగా ఆహ్వానించారు.

# పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం!

**మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో**
**నూతన మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి**

**ముఖ్య నాయకుల సమావేశంలో వక్తలు**
**దయాకర్ రెడ్డి, రామ్మూర్తి నాయక్,**
**హరినాథబాబు, వెంకట్ రెడ్డి**



ఖమ్మం, మార్చి 5 ( వాయిస్ టుడే): పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది.

ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉ ందని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్ లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.



## క్షయ రహిత సమాజమే లక్ష్యం

ఖమ్మం ,మార్చ్ 5 ( వాయిస్ టుడే): బోనకల్ మండలం శాంతి నిలయం నందు మానసిక వికలాంగులకు క్షయ వ్యాధి మోంటాక్స్ పరీక్షలను జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు వారి సొంత ఖర్చుతో పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. క్షయ వ్యాధిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని వారానికి మించిన దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, సాయంత్రం జ్వరం రావడం, ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ అయినవారికి ప్రభుత్వమే పూర్తిగా మందులు అందజేస్తుందని తెలియజేశారు. బోనకల్ మండల వైద్యాధికారి ఇ.స్రవంతి, శాంతి నిలయం చైర్మన్ ఆల్ఫీ, ల్యాబ్ టెక్నీషియన్ అజార్, యాకూబ్, సూపర్వైజర్ విజయ్ కుమార్, ట్రీట్మెంట్ సూపర్వైజర్ సందీప్, ల్యాబ్ సూపర్వైజర్ శివ, ఆశా కార్యకర్తలు విజయ, దుర్గ తదితరులు పాల్గొన్నారు..



## క్రచ్ సెంటర్‌ను పిల్లలకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

### వేసవి దృష్ట్యా క్రచ్ సెంటర్ లో ఏసి ఏర్పాటు

### కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖాన్

ఖమ్మం, మార్చి -05 ( వాయిస్ టుడే): క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి తనిఖీ చేసారు. క్రచ్ సిబ్బంది రాణిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని క్రచ్ సెంటర్లో ఏసి ఏర్పాటు చేయాలని, డోర్ మూసినప్పుడు చీకటి రాకుండా సెమీ ట్రాన్సరెంట్ డోర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంచి 5 స్టార్ రేటింగ్ ఉన్న ఏసీ కొనుగోలు చేయాలని అన్నారు. క్రచ్ సెంటర్ కు పిల్లలు బయటకు వెళ్ళకుండా చిన్న గేట్ ఏర్పాటు చేయాలని అన్నారు. పిల్లలు క్రచ్ సెంటర్ లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువుల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్ కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయానికి రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్ లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లెప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, క్రచ్ ఇంచార్జి రాణీ, అధికారులు, తదితరులు ఉన్నారు.



## ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఒంటరి పోరాటం

### సొసైటీ ట్రీమన్ కమిటీ నుంచి వైదొలగాలని నిర్ణయం

ఖమ్మం, మార్చి 5 ( వాయిస్ టుడే ): జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు కోసం ఒంటరిగా పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయించింది. మంచికంటి ఫంక్షన్ హాలులో సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల పదో తేదీ నుండి సభ్యత్వ నమోదు ప్రారంభం అవుతుంది. యూట్యూబర్లు మినహా ఆర్ ఎన్ ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలవారికి, అక్రిడిటేషన్ కార్డు లేకున్నా సీనియారిటీ ఉన్న ఇండిపెండెంట్ జర్నలిస్టులకు సంఘం సభ్యత్వం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బాధ్యులు, జిల్లా ఇంఛార్జి రాజశేఖర్ తెలిపారు. ఇతర యూనియన్ల నుండి చేరేవారు ముందుగా తమ పదవులకు రాజీనామా చేసి రావాలన్నారు. ఎవరికీ ముందుగా పదవులు హామీ ఉండదన్నారు. సభ్యత్వ నమోదు ప్రారంభం రోజు రాష్ట్ర నాయకత్వం హాజరు అవుతుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని మండలాల్లో కూడా విజయవంతం చేసేందుకు జిల్లా కమిటీ సభ్యులు అందరూ శక్తి మేరకు పని చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సొసైటీల ద్వారా ఇళ్ళ స్థలాలు వచ్చే అవకాశం లేని దృష్ట్యా.. ఖమ్మం నగరంలో జర్నలిస్టులకు న్యాయం జరిగేలా ఫెడరేషన్ తరపున ఒంటరిగానే కృషి చేయాలని నిర్ణయించారు. ఇకపై స్థంభాద్రి సొసైటీ తరపున కానీ, ఇతర యూనియన్లతో కలిసి పోకూడదని నిర్ణయించారు. సొసైటీలో సంఘం తరపున ఉన్న పదవులను వదులుకోవాలని తీర్మానం చేశారు. ఉమ్మడి ఉద్యమాలకు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిన సందర్భాలలో మాత్రమే అన్ని యూనియన్ల తో కలిసి పనిచేయాలని నిర్ణయం చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు తేనె వెంకటేశ్వర్లు, చీనేని బాలకృష్ణ, గరిదేపల్లి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, మోహన్ రావు, నాగుల్ మీరా, బంకా వెంకటేశ్, వీసారపు అంజయ్య, బోయినపల్లి అంజయ్య, విష్ణు, కందికొండ శ్రీనివాసరావు, నారాయణ, శివారెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# శివాయిగూడెం కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలి

## సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, మార్చ్ 5 ( వాయిస్ టుడే): రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలని, మరియు 900 మంది పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల బై బ్యాక్ కు వ్యతిరేకంగా సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నా చౌక్ నుంచి ప్రదర్శనగా బయలుదేరిన ఇళ్లసలాల బాధితులను పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళన ఉద్రిక్తమైంది. ముట్టడికి వచ్చిన సిపిఎం శ్రేణులు, ప్రజలు కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద నుండి లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు మరియు కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఇళ్ల స్థలాలను గుంజుకోవద్దంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పేదల ఇండ్ల స్థలాల జోలికి వస్తే సహించబోమని అన్నారు. మండలంలోని ఈ కాలనీలో పేదల ఇళ్ల స్థలాల బై బ్యాక్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఇచ్చిన స్థలాలను గుంజుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. జిల్లా మంత్రులు, కలెక్టర్ జోక్యం చేసుకొని పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఆటంకాలు కల్పించవద్దని అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ అనేక దఫాలుగా నిర్వహించిన పోరాటాల ఫలితంగానే గతంలో ఖమ్మం నగరంలోని పేదలకు మండలంలోని శివాయిగూడెం రెవిన్యూ లో ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని అన్నారు. 15 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరానికి అతి సమీపాన ఉన్న రఘునాథపాలెం మండలంలో పేదలకు కరెంటు లేకుండా నీటి సౌకర్యం లేకుండా జీవిస్తున్నారని వారు తెలియజేశారు. వెంటనే కాలనీలో మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని పైపులైన్లు వేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, ఎంఏ జబ్బార్, షేక్ మీరా సాహెబ్, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, షేక్ నాగుల్ మీరా, డివిజన్ నాయకులు షేక్ సైదులు, యర్రా రంజిత్, గుగులోత్ కుమార్, కూరపాటి శ్రీనివాస్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## ముగిసిన ఆర్టీసీ ఉద్యోగుల "పవర్ శిక్షణా శిబిరం"

ఖమ్మం మార్చి 5 ( వాయిస్ టుడే) ఆర్టీసీ ఉద్యోగులకు వృత్తి నైపుణ్యం తో పాటు ఓనర్ షిప్,సహానుభూతి,ప్రమాద సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,సంస్థ అభివృద్ధ కోసం వ్యక్తిగత బాధ్యత తదితర అంశాలను బోధించేందుకు ఫిబ్రవరి 18న ప్రారంభమైన శిక్షణా శిబిరం 12 రోజులపాటు కొనసాగి బుధవారం ముగిసింది.రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల్లో కొనసాగిన "పవర్ శిక్షణా కార్యక్రమం" లో భాగంగా ఖమ్మం డిపోలో శిక్షణా శిబిరాన్ని ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం ఫిబ్రవరి 18న ప్రారంభించారు.ప్రతిరోజు శిక్షణా శిబిరంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ గారి వీడియో సందేశాన్ని ప్రదర్శించారు.బోధకులు గా ఖమ్మం డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ ఆర్టీసీ అభివృద్ధి,పనిలో నిబద్ధత,ఓనర్ షిప్,ఎంపతి,రిసాల్వ్,టీం వర్క్,ప్రమాద రహిత డ్రైవింగ్ అలవాట్లు వంటి అంశాలను వ్యక్తిగత జీవితానికి అన్వయిస్తూ సోదాహరణం గా అందరికీ అర్థమయ్యే రీతిలో బోధించారు.ప్రతి ఒక్క ఆర్టీసీ ఉద్యోగి తమ ఉద్యోగ బాధ్యతల్లో ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి గాను సంస్థ ప్రతినిధిగా ఓనర్ షిప్ లక్షణాలను కలిగి సంస్థ ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా వ్యవహరించాలని బోధించారు.క్రమశిక్షణ కలిగి టీం వర్క్ తో పనిచేసి విజయాలను సాధించాలని బోధించారు.ప్రతిరోజూ శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా శిక్షణా శిబిరం లో నేర్చుకున్న అంశాలను పాటిస్తూ సంస్థ అభివృద్ధి కోసం తథార సంస్థ పురోభివృద్ధి కోసం వ్యక్తిగత బాధ్యతగా పని చేస్తామని ప్రతి ఒక్క ఉద్యోగి ప్రతిజ్ఞ చేశారు.12 రోజులపాటు కొనసాగిన పవర్ శిక్షణా శిబిరం బుధవారం సాయంత్రం ముగిసింది.

పవర్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా తమకు సంస్థ నుండి అనేక విషయాలు తెలిపి తమను కార్యోన్ముకులను చేసిన బోధకులు డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ ను ఆర్టీసీ ఖమ్మం డిపో సూపర్వైజర్లు,డ్రైవర్లు, కండక్టర్లు,ఆఫీస్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపి అభినందించారు. సమయపాలన పాటించి శిక్షణా శిబిరంలో పాల్గొని శిక్షణ పొందిన ఉద్యోగులందరికీ డిపో మేనేజర్ ధన్యవాదాలు తెలిపారు.శిక్షణా కార్యక్రమం ముగింపు వరకు జయప్రదం కావడానికి కృషిచేసిన సూపర్వైజర్లు అప్పన పురుషోత్తమరావు,దండా కృష్ణమూర్తి,మిర్యాల వెంకటేశ్వర్లు,గుండు మాధవరావు,టీ.రఘుపతి,జే కే కుమార్ మరియు గ్యారేజీ సిబ్బంది సహకారానికి ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంటి మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య,అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) ప్రవీణ్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## కవిత విద్యార్థుల విజయకేతనం

ఖమ్మం , మార్చ్ 5 ( వాయిస్ టుడే) కాకతీయ యూనివర్సిటీ నిన్న ప్రకటించిన మొదటి,మూడవ మరియు ఐదవ సెమిస్టర్ ఫలితాలలో స్థానిక గట్టయ్య సెంటర్ కవిత డిగ్రీ కాలేజ్ విద్యార్థులు బీకాం విభాగం నుండి పి.త్రిష (9.08), బి. రోషిని (8.83), బిఎస్సి విభాగం నుండి ఎస్ శ్రీలక్ష్మి (9.01), షేక్ కరిష్మా (8.83), కే పావని (8.83), బిఏ (HEP) విభాగం నుండి వి.లక్ష్మీశ్రీజ (8.80) అత్యధిక గ్రేడ్ పాయింట్లతో ఉత్తీర్ణత సాధించారు మరియు విరితోపాటు 200కు పైగా విద్యార్థులు వివిధ సబ్జెక్టుల నుండి O గ్రేడ్ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కవిత కళాశాల కరస్పాండెంట్ పి ఉషా కిరణ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్ రాధాకృష్ణమూర్తి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ పి.రోజారాణి మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.



## ముదిగొండలో హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

ముదిగొండ మండలం మార్చి 5 వాయిస్ టుడే : నేడు జరగబోయే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమం నేపథ్యంలో ఆయన హెలికాప్టర్‌లో ముదిగొండకు రానున్నారు. హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుకూలమైన ప్రదేశాన్ని గుర్తించి ఏర్పాట్లు చేసేందుకు అధికారులు పరిశీలనలు నిర్వహించారు ముదిగొండ-ఎడవెల్లి రహదారిలో, ముదిగొండ గ్రామ శివారులో హెలిప్యాడ్ కోసం స్థలాన్ని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ తిరుపతి రెడ్డి, సీఐ మురళీ, తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసన్న కుమార్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పరిశీలించారు హెలిప్యాడ్ ఏర్పాట్లతో పాటు భద్రతా వ్యవస్థపై అధికారులు సమీక్ష నిర్వహించారు ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు వేగంగా పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## సమాజసేవలో సేవాసమితి రక్తదాతలు

### అత్యవసరంగా రక్తదానం చేసిన భాస్కర్



కామారెడ్డి (వాయిస్‌టుడే) మార్చ్ 5: అత్యవసరంగా కామారెడ్డి జిల్లాలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో రక్తహీనత తో చికిత్స పొందుతున్న శృతి అనే మహిళకీ ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా ఒక్క ఫోన్ కాల్ తో స్పందించి రక్తదానానికి ముందుకు వచ్చిన కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన బక్కన్నగారి భాస్కర్18వ సారి హుటాహుటిన వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అత్యవసరంగా రక్తదానం చేసిన రక్తదాతను కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

వాయిస్ టుడే తొర్రూరు మార్చ్ 5: బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన దీకొండ ఉప్పలయ్య, దీకొండ రమేష్ ల తల్లి దీకొండ సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా. అనపురం మొగిలి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేసుకోవడంతో వారి కుటుంబాలను సందర్శించి పరామర్శించారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మండలంలోని బాధిత కాంగ్రెస్ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇంచార్జి జలకం శ్రీనివాస్,కాంగ్రెస్ మహిళా మండల నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఉపాధ్యక్షులు కనుకుంట్ల కుమార్, మాజీ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న,నాయకులు వడ్లకొండ వెంకట సాయిలు,వడ్లకొండ కుమార్, భోగ కమలాకర్, కొమ్ము శ్రీనివాస్, కొమ్ము యాకయ్య, దీకొండ సుధాకర్, దీకొండ సుధాకర్, మాలోత్ యాకు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ లేకుంటే ఇబ్బందులే

### మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



వాయిస్ టుడే తొర్రూర్ మార్చి 5 తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఎల్ఆర్ఎస్ లబ్ధిదారుల తోని అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్ల క్రమబద్ధీకరణకు 25 శాతం రాయితీతో ఈ నెలాఖరు వరకు అవకాశం ఇచ్చిందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. ఎల్ ఆర్ ఎస్ లేకుండా ప్లాట్లు కొనుగోలు చేస్తే మునుముందు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇల్లు నిర్మించుకునే సమయంలో మార్కెట్ విలువ పై 14 శాతం జరిమానా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం 25% రాయితీ కల్పించిన తర్వాత 354 మంది ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టిన వారికి ప్రొసీడింగ్ కాపీలు కూడా అందజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇట్టి 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవడానికి 31 మంది టెలికాలర్స్ గా వార్డ్ ఆఫీసర్లను బిల్ కలెక్టర్లను. మెప్మా సిబ్బందిని నియమించామని కావున ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ 25% రాయితీని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ వార్డ్ ఆఫీసర్లు. బిల్ కలెక్టర్లు. మెప్మా సిబ్బంది. ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



### సదాశివనగర్ పి ఆర్ టి యు అసోసియేట్ ప్రెసిడెంట్ హనుమంతుల బాలకిషన్

## పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 5: కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా హనుమంతోల బాల్ కిషన్ టిచర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు బాగా చదివి ఎగ్జామ్స్ మంచిగా రాసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో భూంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

వాయిస్ టుడే తొర్రూర్ మార్చి 5 : తోరూర్ మండలం కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కాలని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎం గా జె.మనస్వి, ఎంఈఓ గా జి.ఆనంద్, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.సరిత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సునిత, సంధ్యారాణి, ప్రవీణ్, శిరీష, యమున, సతీశ్ పాల్గొన్నారు.

# ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు




వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 05 : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠా సభ్యులను టాస్క్ ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. ముఠా సభ్యుల నుండి సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నరు.

ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానస్పదంగా ఒక కారు తనీఖీ చేయగా అకారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైనకాట్రగౌడ భాస్కర్ రెడ్డి నీ అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా మంగళవారం నాడు నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్ లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు గడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేస్తున్నట్లుగా నిందితులు అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు, లెబుల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన నిందుతులలో హైదరాబాద్ కుషాయి గూడ కు చెందిన పిల్ల వెంకట నాగ రంగారావు, ముద్దంగుల ఆదిత్య, పిట్ల నవీన్ లు,కర్ణాటక చెందిన క ట్రగడ్డ భాస్కర్ రెడ్డి, మిర్యాలగూడకు చెందిన దూదిమెట్ల శ్రీధర్ అరెస్టు చేశారు.





# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాల్లో బీజేపీ ఘన విజయం

## ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలతో తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ

కరీంనగర్, మార్చి 05 (వాయిస్ టుడే): ఉమ్మడి కరీంనగర్,అదిలాబాద్, నిజామాబాద్,మెదక్ జిల్లాల ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపుతో తెలంగాణ బీజేపీ పార్టీ సంబరాలు అంబరాన్ని అంటాయి.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ప్రసంగంతో ఒక్కసారిగా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు పూర్తిగా బీజేపీ అనుకూలంగా మారిపోయాయి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమల్ అంజిరెడ్డి గెలుపుతో తెలంగాణలో కమలం పార్టీ అనూహ్యంగా పుంజుకుంటుంది అనే సంకేతాలు కనిపిస్తున్నాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చాటడానికి సమాయత్తం అవుతుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమల్ అంజిరెడ్డి గెలుపు సంబరాల్లో పాల్గొన్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు సహకరించిన ప్రతి కార్యకర్తకు,ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన పోలీసులు,విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులు డబ్బులు పంచి ఓటర్లను ప్రభావితం చేయాలని చూసినా, చైతన్యవంతులైన ఓటర్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టి అభివృద్ధి మరియు దేశ సమగ్రతను కాపాడే బీజేపీని విశ్వసించారు అని అన్నారు. దేశ వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం వస్తుంది అని, ఉచితాలకు,కుటుంబ పార్టీలకు మరియు వివిధ స్కాంలలో వున్న పార్టీలను ఇంటికి సాగనంపి దేశ అభివృద్ధి కోసం పాటుబడే బీజేపీకే పట్టం కడుతున్నారని, ఇది ఓటర్ల చైతన్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమల్ అంజిరెడ్డి, బిజేపీ జిల్లా అధ్యక్షుడు గండడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నారాయణస్వామి కుటుంబాన్ని పరామర్శించిన మున్నూరు కాపు నాయకులు

హుజూర్నగర్/ మఠంపల్లి: మార్చ్ 5(వాయిస్ టుడే(ప్రతినిధి). సూర్యాపేట జిల్లా ,మఠంపల్లి మండలం, మట్టపల్లి గ్రామానికి చెందిన , మున్నూరు కాపు అన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు బజ్జూరి వెంకట నరసయ్య పెద్ద కుమారుడు, శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు అన్నదాన సత్రం గౌరవ సలహాదారులు నారాయణస్వామి, గత కొంతకాలంగా అనారోగ్యాన్ని గురై మృతి చెందారు. మట్టపల్లి లో జరిగిన అంత్యక్రియలో పాల్గొని నివాళులర్పించిన మున్నూరు కాపు అన్నదాన సత్రం నాయకులు,ఆవుల రామారావు ,, తోట వెంకయ్య నాయుడు, ఆకులనాగేశ్వరరావు , సీతారామయ్య,రామిశెట్టి విజయ మాధవి,రామిశెట్టి అప్పారావు, , వెంకటరమణ, శ్రీను, పాడి కాశయ్య, ఆకుల రాము, , ఏనుగుల వీరాంజనేయులు, నీలావతి,పుట్ట జగన్మోహన్రావు, అచ్యుత రావు, , తదితరులు , కుటుంబాన్ని పరామర్శించి, సంతాపం తెలిపారు.

## కళ్యాణం వేడుకలకు సమీక్ష సమావేశం




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 5: వచ్చే నెల 06 07 తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై ఈనెల 06 తేదీ ఉదయం 11 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారుల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పట్టాభిషేకంనకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు కళ్యాణం తిలకించడానికి వస్తారని, వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి సమగ్ర సమాచారము తో సంబంధిత జిల్లా అధికారులు ఈ యొక్క సమావేశానికి తప్పనిసరిగా రావాలని ఆయన కోరారు.

## పామాయిల్ సాగు లాభదాయకం : ఏ ఓ రామడుగు వాణి



పాలేరు, మార్చి 5 (వాయిస్ టుడే)నియోజకవర్గంలోని గురువాయిగూడెం గ్రామంలో బుధవారం రైతులకు పామాయిల్ సాగు పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ... పామాయిల్ సాగుతో రైతులకు లాభదాయకమని అన్నారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో పామ్ ఆయిల్ సాగు ప్రాధాన్యత చాలా సంతరించుకున్నదని,రైతులందరూ ఈ పంట సాగు చేసేందుకు ఆసక్తి చూపాలని కోరారు.నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగు అనుకూలమని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చని సూచించారు. పామాయిల్ పంట వేసిన నాలుగో సంవత్సరం నుండి 20,25 సంవత్సరాల వరకు పంట దిగుబడి వస్తుందని , మొక్కలు,డ్రిప్పు మొదలైనవి సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి ,మిర్చి వంటి పంటలలో ఎదురకొంటున్న కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 5 : బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా లక్ష్మీదేవిపల్లిలోని నలంద జూనియర్ కళాశాల నందు గల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు ఎస్సైలు నరేష్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ పాఠకులకు స్టడీ చైర్స్, వాటర్ కూలర్ వితరణ: సీఐ శ్రీనివాసచారి



పాలేరు, మార్చి 5 (వాయిస్ టుడే )నియోజకవర్గంలోని కూసుమంచి మండల గ్రంథాలయంలో నిత్యం చదువరులు వచ్చి వార్త పత్రికలు పుస్తక పఠనం చేస్తూ ఉంటారు.నిరుద్యోగులు పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు స్థానిక శాఖ గ్రంథాలయంలో సన్నద్ధమౌతుతారు. నిరుద్యోగ పాఠకులకు పలు పోటీ పరిక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు బాసటగా హైదరాబాద్ లో సుల్తాన్ బజార్, కోటి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సోమవరపు శ్రీనివాసాచారి నిలిచారు.కూసుమంచిలో బాల్యం నుండి డిగ్రీ వరకు చదువుకున్న అయన ప్రస్తుతం పోలీసుశాఖలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఇక్కడ గ్రందాలయంలో పలు పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న యువతకు గతంలో మేము సైతం అనే సామాజిక మాధ్యమ గ్రూపు నుండి పలు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న యువత ముందుకు వచ్చి సుమారు లక్ష రూపాయల విలువగల పోటీ పరీక్షలకు చెందిన పుస్తకాలు, స్టడీచైర్లు ఇవ్వగా,కాగా ప్రస్తుతం స్టడీ చైర్లు కొన్ని శిదిలావస్తకు చేరడం,సరిపోను లేకపోవడంతో సామజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న సిఐ శ్రీనివాసా చారి తక్షణమే స్పందించి సుమారు 25,000 రూపాయల విలువగల స్టడీచైర్లు,ప్యాడ్ లు లైబ్రరీయన్ లలిత సమక్షంలో అందజేశారు.అంతేగాక మరో మూడు రోజుల్లో పోటీ పరీక్షలకు చదువుకుంటున్న విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ కూలర్ ను కూడా ఇప్పిస్తానని తెలిపారు.దీంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత, గ్రామస్థులు, పలువురు ఆయనను అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసాచారి మాట్లాడుతూ,ఇదే గ్రంథాలయంలో ,స్థానిక ఉన్నత పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసిఆసక్తి ఉన్న విద్యార్థులకు సదుపాయాలు మేము సైతం కూసుమంచి యువత తరపున అందించటం సంతోషంగా ఉందని చదివే అభిరుచి, కష్టపడే మనస్తత్వం ఉన్న విద్యార్థులకు చేయూత ఇవ్వటం బాధ్యత అని తెలిపారు.



## లక్ష్మీపల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చ్ 5 : దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. జిల్లా కలెక్టర్ గా బి. అనుష, డి ఈ ఓ గా తేజస్విని, డిప్యూటీ డి ఈ ఓ గా పి.శిరీష, యం పి డి ఓ గా జె.భవాని, యం ఈ ఓ గా యం.సిరి, హెచ్ ఎం గా యం తులసి ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థులు వ్యవహరించి వారి అనుభవాలను పంచుకున్నారు. చక్కగా పాఠాలు బోధించిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం కేకే శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో తీసుకెళ్లడంలో ఉపాధ్యాయులు పాత్ర బాధ్యతగలది అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అశ్విని చంద్రశేఖర్, జడ్పీ హెచ్, ప్రాథమిక పాఠశాలల హెచ్ ఎం లు కేకే శ్రీనివాస్, ఎస్.కల్పన, ఉపాధ్యాయులు కోటకద్ర మురళీధర్, ఆ అస్రఖాద్రి , దోమ శంకర్, మదన్ మోహన్, కమల్ రాజ్, సుజాత,విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, ఆఫీస్ సబార్డినేటర్ అహ్మద్ బిన్ ఇషాక్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ గా అంజిరెడ్డి గెలుపొందడంతో బిజెపి నాయకుల సంబరాలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 5: ఉమ్మడి కరీంనగర్– నిజామాబాద్ – ఆదిలాబాద్– మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందడంతో బోయినపల్లి మండలం తడగొండ లో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సింగరి వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చి, స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ గెలుపు తో రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఇది తొలిమెట్టుగా, గట్టి పునాదిగా మల్చుకోవడానికి అవకాశం ఇచ్చిన పట్టభద్రులకు భారతీయ జనతా పార్టీ బోయినపల్లి మండల శాఖ పక్షాణ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నామని అన్నారు. అంజిరెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి బిజెపి నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మినుకుల శ్రీనివాస్,చంద్రయ్య,ఎడపల్లి మహేష్,పొన్నం అంజయ్య,రౌతు రాజు, సావనపల్లి తిరుపతి,ఏడపల్లి తిరుపతి,సల్ల శేఖర్,గుడి శేఖర్ రెడ్డి, సట్ట సుదీర్,వేముల సాయి వరప్రసాద్,పొన్నం రాంబాబు,కట్ట విజయ్ ఉన్నారు.



## అనదికార ప్లాట్లు, లే అవుట్లు క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 5: మంగళవారం సాయంత్రం అడ్లూరు గ్రామ శివారులోని మున్సిపల్ వార్డు నెంబర్ 19లోని సర్వే నెంబర్ 525 లో గల ప్లాట్లను మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల క్రమబద్ధీకరణ పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న వారు 25 శాతం రాయితీతో డబ్బులు చెల్లిస్తే సదరు ప్లాట్లను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అర్జి దారులు రాయితీ రుసుమును చెల్లించి క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా, మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 5: బుధవారం నుండి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో మొదటి రోజు మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జరిగిన పరీక్షలో 9230 మంది విద్యార్థులకు గాను 8863 మంది విద్యార్థులు హాజరయ్యారని, 347 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్ లో 7786 మందికి గాను 7555 మంది హాజరుంకాగా, 231 మంది గైర్ హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్ లో 1444 మంది విద్యార్థులకు గాను 1308 మంది హాజరు కాగా, 116 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలకు పంపించే సమయంలో ప్రతీ విద్యార్థిని తప్పనిసరిగా పరిశీలించి పంపించాలని తెలిపారు. గడియారాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ కూడా అనుమతించ కూడదని తెలిపారు. అనధికార వ్యక్తులను లోనికి పంపించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి షేక్ సలాం, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 5: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష కేంద్రాలను బుధవారం అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి తనిఖీ చేపట్టారు. వశిష్ట, సందీపని కళాశాలలోని పరీక్ష కేంద్రాలకు వెళ్లి పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లోని వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ నాగా సీతారాములుకు ఇవ్వాల్సిందే

### ఆయనకు టికెట్ ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 5 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా బీసీ లకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం పట్ల పలువురు పెదవి విరుస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలకు సుపరిచితులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 2018, 2023 కొత్తగూడెం అసెంబ్లీ ఎమ్మెల్యే, ఖమ్మం పార్లమెంట్ ఆస్పిరంట్, నాగా సీతారాములు కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా యాదవులకు, బీసీలకు సామాజిక న్యాయం చేసినట్టు అవుతుందనే వాదన బలంగా వినిపిస్తుంది. ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన వారికి టికెట్ ఇవ్వడం, వేరే పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఇప్పటికే పార్టీ శ్రేణుల్లో తీవ్ర వ్యతిరేకత కనపడుతుందని గత 35 సంవత్సరాలుగా పార్టీనే నమ్ముకుని జిల్లాలో కార్యకర్తలకు అండగా ఉంటూ అన్న అంటే నేనున్నా అంటూ తన ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్న నాగా సీతారాములు కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతుంది. ఎమ్మెల్సీ నామినేషన్ ప్రక్రియ మొదలవుతున్న తరుణంలో అధిష్టానం నిర్ణయం ఎలా ఉండబోతుందోనన్న నిరీక్షణకు త్వరగా తెర వేసి నాగా సీతారాములుకు టికెట్ ఇవ్వాలని పలువురు సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు.



## జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాలు

వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్5 : జగిత్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈరోజు నుండి 20వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 14450 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. 14 ప్రభుత్వ కళాశాలలు 1 మోడల్ స్కూల్,13 ప్రైవేట్ కళాశాలలో పరీక్షా కేంద్రాలకు ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉండగా 9.05 నిమిషాల వరకు అనుమతి ఇస్తున్నారు. పరీక్ష సమయం దాటిన తరువాత పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఒక్కో పరీక్ష కేంద్రంలో 5 సిసి టీవీలు ఏర్పాటు చేయగా జిల్లా వ్యాప్తంగా 140 సిసి టీవీలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ గాడ్జెట్ లని లోనికి అనుమతించడం లేదు. పరీక్షా కేంద్రాలలో నీటి సదుపాయం,క్లాస్ రూమ్ లలో లైట్స్ ఏర్పాటు చేశారు.

## జగిత్యాల్ జిల్లాలో పురాతన నాణాలు లభ్యం



పెగడపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్5: పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామ శివారులో పెద్దగుట్ట వద్ద ఉపాధి హామీ పనులు చేస్తుండగా 20 పురాతన వెండి నాణాలు బయట పడ్డాయి. వెండి నాణాలపై ఉర్దూ భాష ఉంది. నాణాలను పురావస్తు శాఖ అధికారులకు అప్పగించిన పోలీస్, రెవెన్యూ అధికారులు..

## నేరాల నియంత్రణలో, నిందితులను పట్టుకోవడంలో జాగిలాల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఎఎస్



జగిత్యాల్.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్5: జగిత్యాల పట్టణంలోని నేర నిరోధక చర్యల్లో జిల్లా పోలీస్ జాగిలాల పనితీరు ప్రశంసనీయం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్. పోలీస్ జగిలాలు పోలీస్ డాగ్స్ నేర పరిశోధన,భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, మరియు విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని,శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తో కలిసి ప్రారంభించారు.

## అమృత మిల్క్ సెంటర్‌పై ఫుడ్ ఇన్స్పెక్టర్ దాడులు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్ 5బీ జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని సాయి కృష్ణ థియేటర్ ఆపోజిట్ లోగల అమృత మిల్క్ సెంటర్ ను ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తనిఖీ చేశారు. కల్తీ నెయ్యి,అన్నిరకాల పచ్చళ్ళు వీటిని తయారు చేయడానికి ఉపయోగిస్తున్న కల్తీ పదార్థాలను సీజ్ చేశారు. మిగత కొన్ని పదార్థాలను మున్సిపల్ చెత్త వాహనంలో డంపింగ్ యార్డ్ కు తరలించారు. అమృత మిల్క్ సెంటర్ వారు అమ్ముతున్న పదార్థాలు ప్రజలు తినడానికి నిరుపయోగమైనయని గుర్తించామన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న అమృత మిల్క్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు పదార్థాలను ఎంక్వయిరీనీ గమనించిన తర్వాతనే కొనుగోలు చేయాలని ప్రజలకు సూచించారు. మరొక్కసారి అమ్మకాలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష హెచ్చరించారు.




# ఆలయ అర్చకుడుపై అఘాయిత్యం..



మెటుపల్లి వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్ 5బీ జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట్ వార్డ్ లో ఎండోమెంట్ ఆధీనంలోని ఆలయ అర్చకులపై అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించబోమని ఒక వైపు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించినా ఎక్కడో ఓ చోట ఇలాంటి ఘటనలు పునరవృత కావడం దురదృష్టకరమని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మెటుపల్లి మున్సిపల్ పరిధిలోని వెంకటరావుపేట హర హర మహాదేవ శివాలయ అర్చకుడిని కొందరు అడ్డుకొని, అక్కడి ఆలయానికి తాళం వేసి సేవలను స్తంభింప చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మెటుపల్లి మండల ధూప,దీప, నైవేద్య కమిటీ అధ్యక్షుడు సత్య కృష్ణ ప్రసాద్ శర్మ తెలిపారు.

వారు మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ,ధర్మాదాయ శాఖ ధూప,దీప,నైవేద్యం పథకం కింద మంజూరైన మెటుపల్లి మున్సిపల్ పరిధిలోని వెంకటరావుపేట హరహర మహాదేవ శివాలయానికి అర్చకుడిగా ఉద్ధవ్ బాబా యోగి రాజు నియమిస్తూ 2022వ సంవత్సరంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా ఆలయ పూజారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సాధువు ఉద్ధవ్ బాబా యోగి రాజు పై వెంకట్రావు పేట గ్రామానికి చెందిన కొందరు దురుసుగా ప్రవర్తిస్తూ తమ సామాజిక వర్గానికి చెందిన కుల దైవం పేరిట బోర్డు ఏర్పాటు చేయాలంటూ దౌర్జన్యం చేస్తూ..

అర్చకుడి నుండి బలవంతంగా తాళాలు లాక్కొని, వారం రోజులుగా ఆలయ ధూప, దీప, నైవేద్య సేవలను స్తంభింప చేశారని ఆరోపించారు.

దీనిపై అర్చక కమిటీ బుధవారం స్థానిక ఆలయ ఆవరణలో సమావేశమై వివాదానికి కారణమైన వారిని పిలిచి వివరణ కోరగా.. వారు పొంతన లేని సమాధానాలతో నిరోధారణమైన ఆరోపణలు చేస్తూ ఆలయ అర్చకుడి విధులకు భంగం కలిగిస్తు, భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా బలవంతంగా అర్చకుడి నుండి లాక్కున్న తాళాలను అప్పజెప్పి ఆలయ నిర్వహణకు ఆటంకం లేకుండా సహకరించాలని, లేనియెడల సంబంధిత జిల్లా ఎండోమెంట్ మరియు జిల్లా పోలీసు అధికారి,సంబంధిత కలెక్టర్ కు తగు చర్య నిమిత్తం ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ధూప, దీప,నైవేద్య ఆలయ అర్చక కమిటీ సభ్యులు వెంకటేశ్వర శర్మ, ధరూర్ కృష్ణమాచార్యులు,టి కిషోర్ పంతులు,గద్దె లక్ష్మణస్వామి,రామ బ్రహ్మ స్వామి, చక్రపాణి స్వామి,ఆలయ ధర్మకర్త బ్యాంకు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన చాప కోరుట్ల ఎస్ శంకరయ్య



వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్ 5 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 5 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఎసిబి డీఎస్పీ రమణ మూర్తి.. పేకాట ఆడుతూ పట్టుబడ్డ 8 మందిని పట్టుకుని కేసు నమోదు చేస్తానని తెలపడంతో 5 వేల రూపాయలు లంచంగా తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు....

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్: ఎస్ఐ కూచిపూడి జగదీష్



పాలేరు, మార్చి 5 (వాయిస్ టుడే) : తిరుమలాయపాలెం మండలంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి.మండలంలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఆరగంట ముందే కేంద్రాల్లోకి అధికారులు విద్యార్థులను అనుమతించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. మండలంలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో తిరుమలాయపాలెం లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 125 మంది విద్యార్థులకు గాను 106 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరు కాగా 19 మంది గైర్హాజర్ అయ్యారని విద్యాలయ ప్రిన్సిపాల్ ఏసోబు తెలిపారు.మరో పరీక్ష కేంద్రమైన పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 174 మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చెప్పారు. ముందుగా పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. అనంతరం ఆయన పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను,కళాశాల సిబ్బందిని అనుమతించారు. పరిక్షా కేంద్రం పరిధిలో గల జిరాక్స్ కేంద్రాలను కిరాణం దుకాణాలను బంద్ చేయించి, మొబైల్ ఫోన్లు అనుమతించకుండా పకడ్బందీ గా చర్యలు చేపట్టారు.



## వృత్తి విద్యా శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మాజీ గవర్నర్

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్టు భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహాకారంతో జిఎంఆర్ వరలక్ష్మి పౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ కోర్సులు అయిన హెూమ్ ఎయిడ్ హెల్త్ నర్సింగ్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,టైలరింగ్,బ్యూటిషన్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి,యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు అందజేశారు.ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మండలంలో యువత కోసం నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని,కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి సంబంధించిన సంస్థలు ముందుకు వచ్చి ఎంతోమంది పేద యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యతను పెంచి,ఉద్యోగ అవకాశాలు అందించాలని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని అన్నారు.మండలంలోని గిరిజన గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ,యువకులు నైపుణ్య కేంద్రాలు కల్పించే శిక్షణను అందిపుచ్చుకొని అభివృద్ధిని సాధించాలని భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలను ఈ శిక్షణ కేంద్రానికి కల్పిస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి మొయ్య మహేష్,ప్రతిమ ఫౌండేషన్ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్,ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి, చిన్న జీయర్ ట్రస్ట్ ఇన్చార్జి ఏఎం రాజు రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు రాజారెడ్డి,రఘుపతి,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహాస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు ఈరోజు మురళి కృష్ణునిగా కృష్ణా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. ఆలయ సిబ్బంది. పోలీస్ సిబ్బంది ప్రధానార్చకులు . సేవలు మోస్తూ ఆనందంగా స్వామివారిని సేవలో పాల్గొంటున్నారు. అలంకారణ రూపంలో ఆనందంగా తిరువీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తున్నారు. ఆ యాదాద్రి శిష్యుడుయాదగిరిగు ట్ట బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.

# మహిళా న్యాయవాదుల ఉపన్యాస పోటీలు విజయవంతం




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 5 : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనింగ్ కమిటీ పిలుపు మేరకు 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం నాడు విజయవంతం అయ్యాయి.

కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాలులో జి.కె.అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన 30 మంది మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. గాదె సునంద స్వాగతం పలికిన ఈ పోటీలను రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కన్వీనర్ చందాల శైలజ, రాష్ట్ర కో కన్వీనర్ వై.మంజులత ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి ఎన్. ప్రతిభ కూడా పాల్గొన్న ఈ పోటీలకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యురాలు అడపాల కస్తూరి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఆర్తి మక్కడ్ కు ప్రధమ, జి.నాగస్రవంతి కి ద్వితీయ, కె.ఆర్.వి. నీలవేణికి తృతీయ బహుమతులు లభించాయి. కాగా మొదటి మూడు స్థానాలతో సమాంతరంగా పోటీ పడిన ఎన్.ఉషారాణి, జి.శాంత, దాసరి కవిత, ఎం.సంధ్య లకు కన్సోలేషన్ బహుమతులు లభించాయి. లా విద్యార్థిని పి. శరణ్య, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లావణ్యలకు కూడా కన్సోలేషన్ బహుమతులు లభించాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, సీనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, ఏ.ఐ.ఎల్.యు. జాతీయ కౌన్సిల్ సభ్యులు జె.శివరాం ప్రసాద్, జిలా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. సత్యనారాయణ, ఏ.ఐ.ఎల్.యు. జిల్లా నాయకులు పి.కిషన్ రావు, కె.పురుషోత్తం రావు, కె.పుల్లయ్య, ఆర్.రామారావు, డి.రవి కుమార్, జి.కాంతయ్య, , ఎం.డి.సాదిక్ పాషా తదితరులు విజేతలకు, అతిథులకు జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏ. రవి కుమార్, పి. రామారావు, టి.రమేష్ తదితరులు సహకరించారు. దాసరి కవిత వందన సమర్పణ చేసారు.